**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్ శనివారం 3 మే 2025 పేజీలు : 5 వేల : 2.00


## పవన్ కళ్యాణ్ కు మోడీ స్పెషల్ గిఫ్ట్...



అమరావతి పున ప్రారంభ సభలో ఆసక్తికర సన్నివేశం ఎదురైంది. క్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. దివిసీమ తుఫాను లాగా గత ప్రభుత్వం అమరావతిని తుడిచి వేసిందన్నారు. ధర్మ యుద్ధంలో అమరావతి రైతుల విజయం సాధించారని తెలిపారు. రాజధాని రైతుల పోరాటానికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని పవన్ కళ్యాణ్ అన్నారు.వారు చూపించిన సాహసం సహనం అందరికి స్ఫూర్తిగా నిలుస్తుంది అన్నారు. అనంతరం ప్రసంగాన్ని ముగించుకొని వెళ్తుండగా ప్రధాని మోడీ పవన్ కళ్యాణ్‌ను పిలిచారు. వెంటనే మోడీ వద్దకు పవన్ కళ్యాణ్ వెళ్లారు. అప్పుడు పీఎం మోడీ పవన్ కళ్యాణ్‌కు చాక్లెట్ ఇచ్చారు. ఇది చూసి సీఎం చంద్రబాబు పడి పడి నవ్వారు. అక్కడే ఉన్న మంత్రులు సైతం చిరునవ్వులు పూయించారు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## పిల్లల్లో క్రీడలు నాయకత్వ లక్షణాన్ని పెంచుతాయి



**హుజురాబాద్, మే 02 ( మన వార్త ప్రతినిధి):**
పిల్లల్లో క్రీడలు నాయకత్వ లక్షణాలు పెంచుతాయని హుజురాబాద్ కోర్టు సీనియర్ సివిల్ జడ్జి పిబి కిరణ్ కుమార్ అన్నారు. శుక్రవారం హుజురాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో స్వచ్ఛ హుజురాబాద్ కార్యక్రమంలో భాగంగా హుజురాబాద్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పిల్లలకు ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో విద్యార్థులు క్రీడలకు దూరంగా ఉంటున్నారని అందువల్ల వారిలో స్నేహభావము నాయకత్వ లక్షణాలు మరొకరితో సమన్వయం చేసుకోవడం తగ్గుతుందని అన్నారు. హుజురాబాద్ మున్సిపాలిటీ పిల్లల్లో మార్పుల కోసం వేసవి క్రీడా శిబిరం లాంటి బృహత్తర కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని అన్నారు. దీనివల్ల పిల్లల్లో మంచి భావాలు పెరుగుతాయని మంచి భావాలు కలిగిన పిల్లలు పెద్దవారైతే మంచి పౌరులుగా మారుతారని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను వేసవి సెలవులలో వృధాగా గడపకుండా క్రీడా శిబిరంలో చేర్పించాలని ఆయన సూచించారు. హుజురాబాద్ ఎంఈఓ శ్రీనివాస్ మాట్లాడుతూ.. వేసవి శిక్షణ శిబిరం లో తమ పిల్లలకు క్రీడలను నేర్చుకోవడానికి స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఆయన అన్నారు. హాకీ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్ మాట్లాడుతూ... క్రీడలు పిల్లల్లో నాయకత్వ లక్షణాలను పెంచుతాయన్నారు. సామాజిక సహాయకర్త వర్ధినేని రవీందర్రావు మాట్లాడుతూ... ప్లాస్టిక్ నిషేధానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ప్లాస్టిక్ వల్ల భవిష్యత్ తరాలు ఇబ్బందులు పడతాయని అన్నారు. హుజురాబాద్ హాకీ క్లబ్ అధ్యక్షులు తోట రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మున్సిపల్ ఆధ్వర్యంలో జరుగుతున్న వేసవి క్రీడా ఉచిత శిక్షణా శిబిరానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. హాకీ క్లబ్ మాజీ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్ మాట్లాడుతూ.... వేసవి శిక్షణా శిబిరంలో తమ పిల్లలకు వారికి నచ్చిన ఆసక్తి ఉన్న క్రీడల లో శిక్షణ ఇప్పించాలని తల్లిదండ్రులకు సూచించారు.అనంతరం మునిసిపల్ కమిషనర్ కే . సమ్మయ్య మాట్లాడుతూ హుజురాబాద్ మునిసిపాలిటీని ప్రజల సహకారంతో సుందర పట్టణంగా తయారు చేయడం జరుగుతుందని ఇంతే కాకుండా పిల్లలను సైతం సెలవుల్లో వారిలో దాగివున్న క్రీడా స్ఫూర్తిని బయటికి తీసుకొని రావడానికి ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమానికి మద్దతు పలకాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ రిటైర్డ్ ఎంఈఓ రామ్ కిషన్ రాజు, కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ డాక్టర్ నవీన్, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సొల్లు సారయ్య సలహాదారు కొన్ని రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హీట్ వేవ్ యాక్షన్ ప్లాన్ 2025ను విడుదల చేసిన మంత్రి పొంగులేటి



ఏడాది ఎండలు, వడగాలులు అధికంగా వీచే అవకాశం ఉందని, జూన్ వరకు అధిక ఉష్ణోగ్రతలు ఉంటాయని , 12 సంబంధిత శాఖలతో పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం సచివాలయంలో సమీక్షాసమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ, ఇండియన్ మెట్రాలాజికల్ శాఖ కలిసి సమగ్ర తెలంగాణ స్టేట్ హీట్వేవ్ యాక్షన్ ప్లాన్ హెచ్ ఏ పి-2025 ను రూపొందించాయి. ఇందులో భాగంగా ప్రతి జిల్లాకు ఒక నోడల్ అధికారిని నియమించారని తెలిపిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా హీట్ వేవ్ యాక్షన్ ప్లాన్ -2025ను విడుదల చేశారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. అధిక ఉష్ణోగ్రతలు, వడగాల్పుల దృష్ట్యా చలివేంద్రాలలో త్రాగునీరుతోపాటు ఓఆర్ఎస్, మజ్జిగ ప్యాకెట్ల సరఫరా చేయాలని నిర్ణయించాం. సి ఎస్ ఆర్ కింద వివిధ కంపెనీలు వీటిని సరఫరా చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా రాజధాని హైదరాబాద్తో పాటు వరంగల్, ఖమ్మం,మహబూబ్నగర్, నిజామాబాద్, కొత్తగూడెం, మెదక్, కరీంనగర్ పట్టణ ప్రాంతాల్లో ఫోకస్ చేయాలని ఆయన సూచించారు.

## హమాలీ కార్మికుల సేవలు అనిర్వచనీయంహమాలీ కార్మికుల సేవలు అనిర్వచనీయం



**హనుమకొండ మే 02(మనవార్త ప్రతినిధి):**కార్మిక మాసోత్సవాల్లో భాగంగా మే 2వ తేదీన బాలసముద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో శుక్రవారం రోజున కాకతీయ హమాలీ సంఘం కార్మికులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ. వస్తువుల సరఫరాలో హమాలీ కార్మికులు కీలక భూమిక పోషిస్తారు. హమాలీల శారీరక శ్రమతోనే ప్రజలందరికీ వస్తువులు అందుతున్నాయని వివరించారు. హమాలీల శ్రమ తగ్గ వేతనాలు అందడం లేదని,హమాలీలు అసంఘటితమై ఉన్నారని అన్నారు. వారు సంఘటితం అయ్యేందుకు కృషి చేస్తానని అన్నారు. హమాలీలను కార్మిక చట్టాల పరిధిలోకి తీసుకొచ్చి, ఈఎస్ఐ, పీఎఫ్, ఇన్సూరెన్స్‌లు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని తెలిపారు. హమాలీ అడ్డాల వద్ద మున్సిపల్ అధికారులు కనీస వసతులు కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా హమాలీలు వ్యాపార సంస్థల యాజమాన్యాలు కూలీ తక్కువ ఇస్తూ. ఇబ్బందులకు గురి చేస్తున్నారని,ఇంకా పలు సమస్యలను వినయ్ భాస్కర్ దృష్టికి తీసుకొచ్చారు. హమాలీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమ అనంతరం కాకతీయ హమాలీ సంఘం సభ్యులను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో కాకతీయ హమాలీ సంఘం అధ్యక్షులు లింగన్న,ఉపాధ్యక్షులు సిహెచ్ కుమార్,ఎల్ కుమార్, జి సదయ్య,ఆర్ శ్రీను,సభ్యులు ఎన్ శంకర్, ఎన్ రాజేష్,వీ రవి,దామెర సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net

MANA VAARTHA



MINISTRY OF NEW AND RENEWABLE ENERGY

సోలార్ గృహ విద్యుత్ ఉత్పత్తి రంగంలో సరికొత్త శకం...
మన జమ్మికుంటలో...
PM-సూర్య ఘర్ మఫ్త్ బిజిలీ యోజన

తక్కువ ఖర్చుతో సోలార్ ప్యానల్స్ ఎంపిక కోసం ఇప్పుడే సంప్రదించండి...

SOLAR HOME
కార్తికేయ సోలార్ పవర్
సిటికేబుల్ లైన్, పద్మశాలి భవన్ ప్రక్కన, పాత గ్రేన్ మార్కెట్ రోడ్, జమ్మికుంట.
సెల్ : 98499 96007 - బచ్చు తిరుపతి
సెల్ : 98496 58606 - కంకణాల సురేందర్‌రెడ్డి

ప్రధాన మంత్రి సూర్య ఘర్ ఉచిత సోలార్ విద్యుత్ ఉత్పత్తి పథకంలో భాగంగా ప్రతి ఇంటిపై 3KW యూనిట్‌ని ఇన్‌స్టాల్ చేయడం ద్వారా నెలకు 300 ఆపైన విద్యుత్ యూనిట్స్‌ని ఉత్పత్తి చేసి కేంద్ర ప్రభుత్వ వారు అందించే 78,000 రూ॥ సబ్సిడీని అందుకోవచ్చు.

ప్రాడక్ట్ వారంటీ వివరాలు :
- 25-30 సం॥ల ప్యానెల్ వారంటీ
- 7-10 సం॥ల ఇన్వర్టర్ వారంటీ మరియు 5 సంవత్సరాల సర్వీస్ వారంటీ
కావలసిన ఏరియా రూఫ్ టాప్ మీద లేదా రేకుల షెడ్ మీద 200-250 SFT

TATA POWER SOLAROOF TATA POWER SOLAROOF TATA POWER SOLAROOF

3KW యూనిట్‌ని పూర్తి ప్రాజెక్ట్ ధర రూ॥ 2,10,000/- మరియు 10,000/- రూ॥ ప్రతి కస్టమర్‌కు అదనంగా ఖర్చు అవుతుంది

1. Load Expansion Charges Rs. 1650/- per kilowatt (Expansion up to 3kilo watt by Customer)
2. Net Metering Charges Rs. 2950/-
3. TS REDCO fees Rs. 1850/-
4. Civil work cost approximately Rs. 2000/-

EMI ఆప్షన్ అందుబాటులో ఉంది

SBI Union Bank of India

Prime Minister Surya Ghar Yojana Scheme

| S.No | Solar System Capacity | Total Project Cost (Customer To Pay Vendor) | DISCOM Feasibility Charges (Pay Online) | Govt. Subsidy (Will be credited to Customer A/C) | Effective Cost for Customer after Receiving Subsidy |
|---|---|---|---|---|---|
| 1 | 1 KW | ₹ 83,000/- | ₹ 2,950/- | ₹ 30,000/- | ₹ 55,950/- |
| 2 | 2 KW | ₹1,44,000/- | ₹ 2,950/- | ₹ 60,000/- | ₹ 86,950/- |
| 3 | 3 KW | ₹2,06,400/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 1,31,350/- |
| 4 | 4 KW | ₹2,59,600/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 1,84,550/- |
| 5 | 5 KW | ₹3,24,500/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 2,49,450/- |
| 6 | 6 KW | ₹3,89,400/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 3,14,350/- |
| 7 | 7 KW | ₹4,54,300/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 3,79,250/- |
| 8 | 8 KW | ₹5,19,200/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 4,44,150/- |
| 9 | 9 KW | ₹5,84,100/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 5,09,050/- |
| 10 | 10 KW | ₹6,49,000/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 5,73,950/- |

## బుద్ధ జయంతి ఉత్సవ కమిటీ నియామకం



**జహీరాబాద్, మే 2 (మన వార్తా):** తెలంగాణ బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా జహీరాబాద్ ఆధ్వర్యంలో జరిగే బుద్ధ జయంతి ఉత్సవ కమిటీని నియమించారు. జహీరాబాద్ నియోజకవర్గం బూచనెల్లి గ్రామ సారనాథ్ బుద్ధ విహార్ ఆధ్వర్యంలో నిర్వహించే బుద్ధ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా బి సాయికుమార్, ఉపాధ్యక్షులుగా బి ప్రవీణ్, బి నిఖిల్, కోశాధికారిగా బి విజయ్ ను ఎన్నుకున్నారు. సలహాదారులుగా బి మనోహర్, ఆర్ నర్సింలు, బి సుదర్శన్, టి నగేష్, టి గోపాల్, బి నర్సింలు, ఆర్ శ్రీనివాస్, బి వసంత్, సమన్వయ కర్తలుగా ఎన్ అక్షయ్, బి నర్సింలు, ఆర్ గౌతం, బి నరసింహ, సావిధాన్, కార్యనిర్వహక కమిటి సభ్యులుగా అజయ్, శ్రీధర్, విశాల్, నితీష్ తదితరులు ఉన్నారు. ఈ నెల 12 న జరుపుకునే బుద్ధ జయంతిని తథాగతుడు చూపిన శాంతి మార్గంలో నిర్వహించాలని, టిబిఎస్ఐ సభ్యులు దశరథ్, సుభాష్, భక్కప్ప, రాజ్ కుమార్, నర్సింలు ఉత్సవ కమిటీకి సూచించారు.

## సిఎం చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన యూత్ కాంగ్రెస్




**జహీరాబాద్, మే 2 (మన వార్తా):** జహీరాబాద్ నియోజకవర్గ కేంద్రంలో గల డాక్టర్ అంబేద్కర్ విగ్రహం ముందు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు ఎంపి రాహుల్ గాంధీ చిత్ర పటాలకు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యూత్ కాంగ్రెస్ జహీరాబాద్ శాసన సభ నియోజకవర్గం అధ్యక్షులు పి నాగిరెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీ సూచనలతో దేశంలోనే తొలిసారి కులగణన చేయించిన తెలంగాణ ముఖ్యమంత్రి నిర్ణయం దేశానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ఈ శుభ సందర్భంగా పార్లమెంట్ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటాలకు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి హర్షవర్ధన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు నరేష్, బబ్లూ, జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ న్యాల్కల్, ఝరాసంఘం మండలాల అధ్యక్షులు జి కిరణ్ కుమార్ గౌడ్, రాఘవేందర్ ముదిరాజ్, నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, రాజేంద్ర, రాహుల్ స్వామి, ప్రతాప్ రెడ్డి, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## మల్చెల్మా లో సీసీ రోడ్డు నిర్మాణం



**జహీరాబాద్, మే 2 (మన వార్తా):** జహీరాబాద్ మండలం మల్చెల్మా గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించారు. 5 లక్షల రూపాయలతో నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఇప్పేపల్లి పీఏసిఎస్ చైర్మన్ మచ్చేందర్ పూజ చేసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు నాయకులకు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి నాసిర్, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గాలి దుమారానికి ముక్కలైన రేకుల షెడ్డు..



**శంకరపట్నం:మే02(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామానికి చెందిన పూదరి రవి-రమ దంపతులు ఇంటిముందు వేసిన రేకులు గురువారం అర్ధరాత్రి వీచిన గాలి దుమారానికి లేచి సమీపంలో పడిపోయాయి. బాధితుల కథనం ప్రకారం..వివరాలు ఇలా ఉన్నాయి. శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామానికి చెందిన పూదరి రవి-రమ దంపతులు ఇంటిముందు పైపులు వేసి 12 రేకులను బిగించారు. అర్ధరాత్రి వీచిన గాలి దుమారానికి ఇంటి ముందు వేసిన రేకులు పైపులతో సహా ఎగిరిపోయి సమీపంలోని టేకు చెట్లపై పడిపోయాయి. దీంతో కొన్ని రేకులు ముక్కలు ముక్కలయ్యాయి. సుమారు రూ. 40 వేల ఆస్తి నష్టం జరిగినట్లు బాధితులు తెలిపారు. ఆస్తి నష్టంపై పంచాయతీ కార్యదర్శి ఎలగందుల శ్రీనివాస్ కు సమాచారం ఇచ్చినట్లు బాధితులు తెలిపారు. ప్రభుత్వపరంగా ఆదుకోవాలని కోరుతున్నారు.

## వేసవికాలం శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి



**మండల తహసిల్దార్ మన్నన్**

**చిన్న శంకరంపేట మే 02 (మన వార్తా ప్రతినిధి నరేందర్)** చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఆరవ తరగతి నుండి 9వ తరగతి వరకు చదువుకునే విద్యార్థులకు సమ్మర్ క్యాంపు కార్యక్రమాన్ని మండల విద్యాధికారి పుష్పవేని ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు, కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన స్థానిక తహసిల్దార్ మన్నన్ ప్రారంభించారు, ముందుగా సరస్వతీ మాత పూజ నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు, అనంతరం మండల విద్యాధికారి పుష్పవేని, స్థానికతహసిల్దార్ మన్నన్, సూరారం కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు సాయి రెడ్డి, లు మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఇలాంటి క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని,నేటినుండి 15 రోజులపాటు నిర్వహించే ఈ సమ్మర్ క్యాంపులో కంప్యూటర్, పెయింటింగ్, డ్రాయింగ్, అల్లికలు, తో పాటు యోగ, కరాటే, ఇండోర్ గేమ్స్ నిర్వహించడం జరుగుతుందని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమకు ఇష్టం ఉన్న వాటిలో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించాలని వారు సూచించారు, ప్రైవేటు పాఠశాలలో కంటే ప్రభుత్వ పాఠశాలలోనే అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తూ విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ఇలాంటి క్యాంపులు ఏర్పాటు చేయడం జరుగుతుందని వారు అన్నారు, ఈ కార్యక్రమంలో స్థానికతహసిల్దార్ మన్నన్, మండల విద్యాధికారి పుష్పవేని, ప్రధానోపాధ్యాయులు సాయి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, ఫణిందర్, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు పోచయ్య, తదితరులు పాల్గొన్నారు

## మచ్చ బొల్లారంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఉన్నతాధికారులు స్థానిక కాలనీవాసులతో కలిసి పర్యటించారు



**మల్కాజ్గిరి జిల్లా మే 2 మన వార్త ప్రతినిధి అంతోని :** అల్వాల్ జిహెచ్ఎంసి 133 మచ్చబొల్లారం డివిజన్ పార్చ్యున్ ఎంక్లేవ్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కాలనీవాసులతో కలిసి డ్రైనేజ్ అవుట్లెట్ సమస్యను పరిశీలించి పర్యటించారు. ఈ సంద ర్భంగా కాలనీలో డ్రైనేజీ అవుట్ లెట్ సమస్య తీవ్రం గా ఉందని కాలనీవాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో ఆ ప్రాంతాన్ని వివిధ శాఖల ఉన్నత అధికారులతో కలిసి పరిశీలించారు. స్థానిక కాలనీవాసులు తెలిపిన వివరాల ప్రకారం వివిధ హై రైజ్ బిల్డింగ్ ల సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ల ద్వారా వదిలిన మురుగునీరు అంత రోడ్లపైకి చేరడంతో ఫార్చ్యున్ ఎన్క్లేవ్ కాలనీ వారికి దారి లేకుండా మురుగు నీరు అంత రోడ్లపై ప్రవాహముల నిలిచి ఉండడం తో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నామని ముఖ్యంగా చిన్నపిల్లలు స్కూలుకు వెళ్లాలన్నా, గర్భిణీ స్త్రీలు హాస్పిటల్స్ కి వెళ్లాలన్నా,సీనియర్ సిటిజన్స్ పనుల పై బయటికి వెళ్లాలన్న చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మహిళలు,కాలనీ వాసులు ఎమ్మెల్యే అధికారుల సమక్షంలో తెలిపారు. అధికారులు అవుట్ లెట్ సమస్యను పరిశీలించిన తరువాత పైపులైన్ బాక్స్ డ్రైన్ ఏర్పాటు చేస్తే సమస్యకు పరిష్కారం లభిస్తుందని ప్రతిపాదనలు తీసుకున్నారు. ఎమ్మెల్యే సమస్యను పరిష్కరించాలని ఉన్నతాధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో . చిన్నారెడ్డి,ఈ ఈ. శ్రీకాంతి , డి ఈ. రఘు, జలమండలి జనరల్ మేనేజర్ సునీల్ , డీజీఎం.రాజు, మేనేజర్ మల్లికార్జున్ ,ఏ ఎం ఓ హెచ్ రజిని, ఎలక్ట్రికల్ ఏ. ఈ. లక్ష్మి , వర్క్ ఇన్స్పెక్టర్ అప్రోజ్, బిఆర్ఎస్ నాయకులు డోలి రమేష్,ఢిల్లీ పరమేష్,లక్ష్మణ్ యాదవ్,పవన్,సందీప్ రెడ్డి,సతీష్,ప్రశాంత్ రెడ్డి,రేవంత్ రెడ్డి, శ్రీనివాస్,స్థానిక కాలనీ వాసులు గౌతమ్ రాయ్,సీతారాజు, భుజంగరావు,సోమోజీ, వినోద్,ఖాదర్ హుస్సేన్, సత్య,మన్మథ నాయర్, రవికాంత్,సంతోష్ ,ఫాతిమా,చిత్రరఘురాం,వాసవి,రాజు ప్రియ,లావణ్య, నాయకులు,కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్వో ను సత్కరించిన టీజేఎస్ జిల్లా కన్వీనర్ గణేష్




**శంకరపట్నం:మే02(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** నూతన తహసిల్దార్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ రమేష్ బాబు ను టీజేఎస్ జిల్లా కన్వీనర్ మోరే గణేష్ శుక్రవారం సత్కరించారు. శంకరపట్నం మండలంలో ఇంతకుముందు విధులు నిర్వహించిన బత్తుల భాస్కర్ బదిలీపై హుజురాబాద్ ఆర్డీవో కార్యాలయానికి వెళ్ళగా, జమ్మికుంట తహసిల్దార్ గా విధులు నిర్వహించి బదిలీపై శంకరపట్నం మండలం తహసిల్దార్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ గట్ల రమేష్ బాబు ను శుక్రవారం తెలంగాణ జన సమితి కరీంనగర్ జిల్లా కన్వీనర్,వెలుగునీడ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు మోరే గణేష్ పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించారు. ఆయన వెంట తెలుగుదేశం అడ్ హాక్ కమిటీ పార్లమెంటు సభ్యులు మోరే ప్రభాకర్,డిప్యూటీ తహసిల్దార్ పార్థసారధి,రికార్డ్ అసిస్టెంట్ అనిల్,సామాజిక కార్యకర్త మవునూరి గణేష్,గాజుల శ్యామ్ ఉన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన మండల తహసిల్దార్ మన్నన్



**చిన్న శంకరంపేట**

**మే 2(మన వార్తా ప్రతినిధి నరేందర్)** రైతులు దళారులను నమ్మే మోసపోతున్న ఉద్దేశంతో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, విక్రయించిన ధాన్యానికి సంబంధించిన డబ్బులు రైతుల ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని శాలిపేట గ్రామంలో సుమారు 100 మంది రైతులకు సంబంధించి డబ్బులు వారి ఖాతాలో జమ జనం జరిగిందని తహసిల్దార్ మన్నన్ అన్నారు, చిన్న శంకరం పేట మండలం గవ్వలపల్లి, రుద్రారం, చిన్న శంకరం పేట గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక తహసిల్దార్ మన్నన్ పరిశీలించారు, కొనుగోలు కేంద్రాల వద్ద తూకం చేసిన ధాన్యాన్ని పరిశీలించి వెంటనే రైస్ మిల్క్ తరలించాలని నిర్వాహకులకు ఆదేశించారు, ధాన్యం తూకం వేస్తున్న కాంట లను ఆయన పరిశీలించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు విక్రయించిన ధాన్యానికి నేరుగా రైతుల ఖాతాలో డబ్బులు జమవుతున్నాయని, రైతులు తాము పండించిన దానిని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోని విక్రయించుకోవాలని ఆయన రైతులకు సూచించారు, కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు నిలువ నీడ తాగునీరు ఏర్పాటు చేయాలని, కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైన జిల్లా అధికారులకు సమాచారం ఇచ్చి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు,

## ఉచిత వేసవి శిక్ష శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి




**-మండల విద్యాధికారి శ్రీమతి గంగా భాయి...**

**-నార్సింగి...**

**మే 02 (మన వార్త ప్రతినిధి నరేందర్)** మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో శుక్రవారం నాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేసవి శిక్షణ శిబిరాన్ని మండల విద్యాధికారి గంగాబాయి ,ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ సమగ్ర శిక్ష డైరెక్టర్ అఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ సంయుక్తంగా నిర్వహించే ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగ పరుచుకోవాలని అన్నారు మే 1 నుండి 15 వరకు నిర్వహించే వేసవి శిక్షణ గ్రామాల్లో విద్యార్థులు అందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు 6వ తరగతి నుండి 9వ తరగతి పిల్లలు ఉపయోగించుకోవాలని ఆమె తెలిపారు ప్రతిరోజు ఉదయం 8గంటల నుండి 11 గంటల వరకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఇందులో కంప్యూటర్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, ఎడ్యుకేషన్, ఇండోర్ గేమ్స్, యోగ, మెడిటేషన్, ఉంటుందని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శర్మ, స్వామి,శశికళ, సాయి, నవీన, బాల గౌడ్, దాహుద్, సుస్మిత, విద్యార్థులు పాల్గొన్నారు

## కోతి.శునకం.. స్నేహం..



**శంకరపట్నం:మే02(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** ఎప్పుడు వైరం పెట్టుకునే శునకం,కోతి స్నేహంగా ఉన్న సంఘటన శుక్రవారం శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో కనిపించింది. రెండు శునకాలు ఉండగా అటుగా వచ్చిన కోతి శునకాన్ని అల్లారు ముద్దుగా ముద్దు పెట్టుకున్న సంఘటన మనవార్త ప్రతినిధి కెమెరాలో బంధించారు.

## పోలీస్ ఫైరింగ్ రేంజ్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన మల్టిజోన్ రేంజ్ ఐజి చంద్రశేఖర్ రెడ్డి



**నార్సింగి**

**మే 02 (మన వార్తా ప్రతినిధి నరేందర్)** మెదక్ జిల్లా నార్సింగి గ్రామ శివారులో ఏర్పాటు చేసిన పోలీస్ ఫైరింగ్ రేంజ్ శిక్షణ కేంద్రాన్ని శుక్రవారం మల్టీ జోన్ ఐజి చంద్ర శేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రారంభించారు..అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, శిక్షణ ప్రాంతంలో బుల్లెట్లు ఫైర్ చేసి ఫైరింగ్ రేంజ్ ను ప్రారంభించారు. .ఫైరింగ్ రేంజ్ ఏర్పాటుకు భూమి కేటాయించినందుకు కలెక్టర్ రాహుల్ రాజ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఫైరింగ్ చేస్తున్న సమయంలో చాలా జాగ్రత్తగా పాటించాలని ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా చూసుకోవాలని, ఫైరింగ్ శిక్షణ సమయంలో ఎవరిని కూడా ఈ ప్రాంతానికి రాకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని ఎవరికీ ఎలాంటి ప్రాణ ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని ఆయన సూచించారు,నార్సింగి ఫైరింగ్ రేంజ్ స్థలం రాళ్ళు రప్పల తో ఉన్న దానిని శ్రమించి ఎంతో అద్భుతంగా తీర్చిదిద్ది నందుకు జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, ఏ.ఆర్ డీఎస్పీ రంగ నాయక్, తూప్రాన్ డీఎస్పీ వెంకట్ రెడ్డి, రామాయంపేట సీఐ వెంకట రాజా గౌడ్, స్థానిక ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ లను అభినందించారు. పోలీస్ వ్యవస్థ ఉన్నంత వరకు ఈ ఫైరింగ్ రేంజ్ ఉపయోగంలో ఉంటుందని,ఉద్యోగ విరమణ సమయం దగ్గర పడుతున్నా ఎనలేని పట్టుదల తో తన ఉద్యోగ కాలంలో పోలీస్ వ్యవస్థ కు చిరకాలం గుర్తింపు ఉండే విధంగా ఫైరింగ్ రేంజ్ కోసం శ్రమించిన ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ని ప్రత్యేకంగా అభినందించారు. స్థానిక తహశీల్దార్ షేక్ కరీం మల్టీ జోన్ చంద్రశేఖర్ రెడ్డి కి పుష్పగుచ్చము అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ మహేందర్, మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్,8 సర్కిళ్ల సీఐలు,21 ఎస్ఐ,స్థానిక తహశీల్దార్ షేక్ కరీం, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీధర్, సర్వేయర్ శ్రీకాంత్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలన కోసం అవగాహనసదస్సు




**–నార్సింగి...**
**మే 02 (మన వార్తా ప్రతినిధి నరేందర్)**

బాల్య వివాహాలు లేని భారత దేశం కోసం ''నత్యార్థి''సంస్థ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని జామియా మస్జిద్ లో సంస్థ కమ్యూనిటీ సోషల్ మోబిలైజర్ యాదగిరి అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యాదగిరి అవగాహన కల్పిస్తూ 18 సం నిండిన అమ్మాయిలకు, 21 సం పూర్తి అయిన అబ్బాయిలకు పెళ్ళిళ్ళు చేయాలని అన్నారు. చిన్న వయస్సు లో పెళ్ళిళ్ళు చేస్తే అనర్థాలు జరుగుతాయని, పెళ్లి, సంసారం, కుటుంబం వంటి వాటికి మానసికంగా సంసిద్ధం కావడానికి, గర్భధారణ కు సరైన వయస్సు 18 సం పైనే అని అన్నారు. చిన్న వయస్సు లో గర్భధారణ జరిగితే తల్లి, బిడ్డ ప్రాణాలకు ముప్పు పొంచి ఉంటుందని, చిన్న వయస్సు లో జీవన విధానాల పై సరైన అవగాహన, మానసిక పరిపక్వత లేక సంసార జీవితంలో చాలా ఇబ్బందులు ఎదురవుతాయని వివరించారు. బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరమని, అందుకు గాను అమ్మాయి, అబ్బాయి, వారి తల్లిదండ్రులు, బంధువులు, పెళ్లి నిర్వాహకులు, మద్దతుదారులు అందరూ శిక్షార్హులు అని, వీరికి రెండు సం జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిసినా, చూసినా వెంటనే సంబంధిత అధికారులు అయిన "చైల్డ్ లైన్" 1098, పోలీస్ శాఖ 100, విజన్ సంస్థ వారికి, గ్రామ కార్యదర్శి, తహసిల్దారు, చైల్డ్ డెవలప్మెంట్ ప్రోజెక్టు అధికారి (సిడిపిఒ), బిబిఎ హెల్ప్ లైన్ నెంబరు 18001027222, అంగన్వాడి వర్కర్ల కు, పాఠశాల టీచర్ల కు, ప్రజాప్రతినిధులకు తక్షణమే సమాచారం అందివ్వాలని కోరారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వారితో బాల్య వివాహాల కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జామియా మస్జిద్ కమిటీ అధ్యక్షుడు చాంద్ ఖురేషి, మస్జిద్ ఇమామ్ అహ్మద్ రజా, మోఅజ్జిన్ ఏజాస్, గుల్ఫోజ్, ముజీబ్, రహీమ్ ఖురేషి, ఇర్ఫాన్ పాషా, ఖదీర్, అబ్బు తదితరులు పాల్గొన్నారు

## ఎండలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..



**–జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ...**
**వేములవాడ , మే 02 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

ఎండలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తెలిపారు.ఎండలు, వడగాలులతో జరిగే ప్రమాదాలు పట్ల ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని శుక్రవారం ఒక ప్రకటన జారీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజలు జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నాయని, అకాల వర్షాలు వల్ల భూమి నుండి వేడి వస్తుందని, ఎండ తీవ్రత కూడా అధికంగా ఉంటున్నందున ఎండ దెబ్బ తగలకుండా ప్రజలు ఆరోగ్య సంరక్షణ చర్యలు పాటించాలని సూచించారు.ఎండ బారిన పడకుండా తగు జాగ్రత్తలు పాటించాలని, ఎండ అధికంగా ఉన్న సమయాల్లో బయటకు వెళ్లకుండా ఉండాలని తెలిపారు. వడదెబ్బ తగిలితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా ప్రచారం చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. మంచినీళ్లు అధికంగా తీసుకోవాలని తీసుకోవాలని, వదులుగా ఉన్న కాటన్ దుస్తువులను ధరించాలని తెలిపారు.ఎండ అధికంగా ఉన్న సమయాల్లో దూర ప్రయాణాలు చేయకూడదని తెలిపారు.వడదెబ్బకు గురికాకుండా తరచుగా ఓ.ఆర్.ఎస్ ద్రావణం, మజ్జిగ, నిమ్మరసం తీసుకోవాలని తద్వారా వడదెబ్బ నుండి ఉపశమనం ఉంటుందని అన్నారు. ఎండలు వల్ల చర్మం పై ఎర్రటి దద్దుర్లు, పొడిబారడం లాంటి మార్పులను ప్రజలు గమనించాలని తెలిపారు. వేడి వల్ల శరీర ఉష్ణోగ్రత పెరుగుతుందని, అలసట, నోరు ఎండి పోవడం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, వాంతులు, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయక తక్షణమే సమీప ప్రభుత్వ ఆసుపత్రులల్లో వైద్య సేవలు పొందాలని తెలిపారు. అత్యవసర వైద్య సేవలకు 108 కు ఫోన్ చేయాలని అన్నారు. ఉపాధి హామీ పథకం పనులు కూలీలు ఉదయం 6 నుండి 11 గంటల వరకు, సాయంత్రం 4 నుండి 6 గంటలు వరకు పనులు చేపించాలని, పనులు జరుతున్న ప్రదేశాల్లో రక్షణ, జాగ్రత్తలు పాటించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

## సహకార శాఖ బ్యాంకు దినదిన ప్రవర్తమానమై వెలుగొందాలి



**–ఈ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి వరుస్తాం..రాష్ట్ర చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయర్.**
**–హాజరైన భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.**
**–యాదాద్రి భువనగిరి జిల్లా మే / 02 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లిలో తడక రమేష్ ఆధ్వర్యంలో కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ ను భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి , యాదాద్రి భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , జిల్లా కలెక్టర్ హనుమంతరావు లతో కలిసి రాష్ట్ర వ్యవసాయం , మార్కెటింగ్ కోపరేటివ్ హ్యాండ్లూమ్స్ టెక్స్ టైల్స్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ కేవలం వెయ్యి మందితో ఖాతాలను 6.50 లక్షలతో ప్రారంభించిన సహకార బ్యాంకు నేడు 400 కోట్లతో లక్ష మంది ఖాతాలతో వెలసిల్లటం ఐక్యతకు , అంకిత భావానికి నిదర్శనమన్నారు. ఈ ప్రాంతం నేతన్న నెలవుగా మారిందన్నారు. ఉత్పత్తులు మార్కెటింగ్ చేపించేందుకు ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేపిస్తా మన్నారు. భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు రుణాలు అందించేటప్పుడు బంధువులుగా చూస్తూ సొంత సంస్థగా నడిపించినప్పుడే సహకార సంఘాలు బలపడతాయన్నారు. రాష్ట్ర చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయర్ మాట్లాడుతూ పొదుపు పథకాలన్నీ అమల్లోకి తెస్తామన్నారు ఆర్డీలు కట్టిస్తా మన్నారు. ప్రతి చేనేత కార్మికుడికి 18 వేలు అనుబంధ కార్మికుడికి 6 వేలు జమ చేసే పద్ధతి వచ్చే నెల నుండి అమల్లోకి వస్తుందన్నారు. చేనేత వస్త్రాలైన బెడ్షీట్లు టవల్స్ లుంగీలు మార్కెటింగ్ చేసేందుకు ప్రోత్సాహకరంగా షో రూమ్లను ఏర్పాటుచేసి విక్రయానికి చర్యలు తీసుకుంటామన్నారు అదే విధంగా టెక్స్టైల్స్ డిప్లమా కోర్సులో 60 మంది అభ్యసిస్తున్నారని తెలియజేశారు గతంలో 57 సంవత్సరంల వారికే బీమావర్తించేదని , ప్రస్తుత ప్రభుత్వం వయసుతో నిమిత్తం లేకుండా వృద్ధులైన వారికి ఐదు లక్షల బీమా ను వర్తింప చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తడక వెంకటేశం, రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షుడు మురళి మదన్ గోపాల్ స్వామి , భువనగిరి మార్కెట్ చైర్మన్ రేఖ బాబురావు , ఆర్డీవో శేఖర్ రెడ్డి , చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్ మధు కుటుంబానికి మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ చేయూత...




**మృతుడు మధు తల్లికి 13,600 అందజేసిన యూనియన్ సభ్యులు.**
**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 02 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం రోజు మధ్యాహ్నం గత రెండు రోజుల క్రితం అనారోగ్యానికి గురై చనిపోయిన ఫోటోగ్రాఫర్ అవధూత మధు కుటుంబానికి 13,600 రూపాయలను మృతుడు తల్లికి అందజేసిన భువనగిరి పట్టణ అధ్యక్షులు రావుల నాగరాజు , ప్రధాన కార్యదర్శి మాటూరి నరసింహ , కోశాధికారి కొత్త నగేష్ , పట్టణ గౌరవ సలహాదారులు దిడ్డికాడి రాము , వల్లంశెట్టి సతీష్ , సభ్యులు జనిగల ఆనంద్ , పెంట బాలరాజు , నాగు నరేష్ తదితరులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ సభ్యులు మాట్లాడుతూ మృతుడు మధు భువనగిరి పట్టణ మరియు మండల పరిసర ప్రాంతాలలో అందరికీ సుపరిచితుడు , మంచి ఫోటోగ్రాఫర్ గా పేరు తెచ్చుకొని గత 25 , 30 సంవత్సరాలుగా ఫోటోగ్రఫీ వృత్తిలో తనదైన శైలిలో నైపుణ్యాన్ని కొనసాగుతున్నాడు. ఆరోగ్యరీత్యా గత రెండు రోజుల క్రితం మరణించడం తోటి ఫోటోగ్రాఫర్ ల మనసును కలసి వేసిందని , ఫోటోగ్రఫీ వృత్తిలో మధు చేసిన సేవలను కొనియాడారు.

## మోడీ చిత్రపటానికి పాలాభిషేకం..



**శంకరపట్నం:మే02(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

దేశవ్యాప్తంగా జనగణన,కులగనన చేపడతామని ప్రధానమంత్రి మోడీ ప్రకటించడానికి హర్షిస్తూ బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు ఏనుగుల అనిల్ ఆధ్వర్యంలో శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామంలో ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ.. రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ సమావేశంలో జనాభా లెక్కలతో పాటే కులగణను నిర్వహించాలని తీర్మానించడం హర్షించతగ్గ విషయమని అన్నారు.మోడీ సర్కార్ తీసుకున్న ఈ నిర్ణయాన్ని దేశవ్యాప్తంగా బీసీ ఎస్సీ ఎస్టీలతో పాటు అన్ని వర్గాల వారు స్వాగతిస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య,నాయకులు దొంగల రాములు,దాసారపు నరేందర్,రాసమల్ల శ్రీనివాస్,కనకం సాగర్,బిజిలి సారయ్య,పల్లె శివా రెడ్డి,చెర్ల శ్రీనివాస్,గూళ్ల రాజు, మందాడి జగ్గారెడ్డి,సుధగోని శ్రీనివాస్,బొజ్జ సాయి ప్రకాష్, వడ్లకొండ రాజేందర్,కనకం కుమార్,రాములు తదితరులు పాల్గొన్నారు.

## తీవ్రమైన గాలులతో నష్టపోయిన వారినీ ప్రభుత్వం ఆదుకోవాలి

**కమలాపూర్ ఏప్రిల్ 02 (మన వార్త ప్రతినిధి ఏలిమి రాజు)**

నిన్న రాత్రి వచ్చిన భీకరమైన గాలులకు కమలాపూర్ మండల వ్యాప్తంగా ఇండ్లు, పంట పొలాలు, పండ్ల తోటలు దారుణంగా ధ్వంసమవడం తో తీవ్ర స్థాయి లో నష్టం జరిగింది. కమలాపూర్ మండల పరిధిలోని మాదన్నపేట గ్రామానికి చెందిన ఆ గ్రామ మాజీ సర్పంచ్ గుండపు చరణ్ పటేల్ పీఎంఈ జీపి పథకం లో భాగంగా సుమారు 15 లక్షల రూపాయలతో షెడ్డు నిర్మించారు. అయితే నిన్న వీచిన తీవ్రమైన గాలికి ఆ షెడ్డు పూర్తిగా ధ్వంసం కావడం వల్ల భారీగా నష్టం జరిగింది. దీని వల్ల చరణ్ పటేల్ కి ఆర్థికంగా నష్టం జరగడం తో బాధితుడు తనకి ప్రభుత్వం సహాయం అందించాలని ప్రభుత్వ అధికారులు తన షెడ్డు ని పరిశీలించి జరిగిన నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అందించి తనకి తగిన ఆర్థిక న్యాయం జరిగేలా చూడాలని చరణ్ పటేల్ మరియు మండల వ్యాప్తంగా నష్ట పోయిన బాధితులు ఈ సందర్భంగా అధికారులను కోరుతున్నారు.

## సైదాపూర్ మండల నూతన ఎమ్మార్వో శ్రీనివాస్ ను మర్యాద పూర్వకంగా కలిసిన మండల నాయకులు



**సైదాపూర్ మే 2 : ( మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)**

వే.సైదాపూర్ మండల కేంద్రనికి నూతన ఎమ్మార్వో వీణవంక మండలంలో విధులు నిర్వర్తించి బదిలీపై వచ్చిన వె.సైదాపూర్ ఎమ్మార్వోగా జి.శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మండల నాయకులు సైదాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్, సింగిల్ విండో చైర్మన్ కొత్త తిరుపతి రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ న్యదెండ్ల రాజ్ కుమార్, కూతురు విద్యాన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేముల సాయికుమార్, బోనగిరి అనిల్, గడ్డం శేఖర్, గదపాక కొమురయ్య గార్లు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానము చేసి శుభాకాంక్షలు తెలియచేసి స్వాగతం పలికారు.

## కుక్కల దాడిలో జింక మృతి



**–నిజాంపేట...**
**మే 02 (మన వార్తా ప్రతినిధి నరేందర్)**

కుక్కల దాడిలో జింకమృతిచెందిన సంఘటన నిజాంపేట మండల పరిధిలోని చల్మేడ గ్రామంలో శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. ఈ మేరకు రైతు సంతోష్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గ్రామ శివారులో గల మామిడి తోటలో జింకను కుక్కలు వెంబడిస్తుండగా రైతు సంతోష్ రెడ్డి గమనించి జింకను కుక్కల నుంచి రక్షించిన ఫలితం లేకపోయింది చివరకు జింక చనిపోగా రైతు ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించడంతో ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్, ఘటన స్థలానికి చేరుకుని పంచనామా చేసి పోస్టుమార్టం నిమిత్తం ఖననం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలోబీట్ ఆఫీసర్ లక్ష్మణ్, ఏఎస్ఐ జైపాల్ రెడ్డి,కానిస్టేబుల్ సోహెల్, గోపాలమిత్ర సంతోష్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అనంతారం గ్రామంలో ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం...



**–గ్రామాల్లో ప్రజల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తున్న మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి..**
**ఇల్లంతకుంట మే 02(మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**

మానకొండూర్ నియోజకవర్గం లోని ప్రతి మండలంలో 3 రోజులు (ఎమ్మెల్యే ఆన్ వీల్స్) కార్యక్రమాలతో ప్రజలకు మరింత చేరువగా ఉంటానని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతెలిపారు.మానకొండూర్ నియోజకవర్గం ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో ఎమ్మెల్యే ఆన్ విల్స్ కార్యక్రమాన్ని శుక్రవారం రోజున నిర్వహించగా,ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే,కలెక్టర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న క్షేత్ర స్థాయి సమస్యలను ఎమ్మెల్యే,కలెక్టర్ దృష్టికి గ్రామస్తులు తీసుకురాగా,వాటిని తక్షణమే శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ,కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పరిష్కరించారు.అనంతరం మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ.(రీచ్ ది అన్ రీచ్డ్ అనే థీమ్) తో ఎమ్మెల్యే అన్ వీల్స్ కార్యక్రమం ప్రారంభించామని తెలిపారు.ప్రజాసమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.మండల స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను జిల్లా,రాష్ట్ర స్థాయి అధికారులకు,అవసరమైతే సంబందిత మంత్రులు,ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.రెవెన్యూ,పంచాయితీ రాజ్,పోలీస్,తదితర శాఖల పరిధిలో ప్రజలకు సమస్యలు ఉంటే తెలియజేయాలని ఎమ్మెల్యే సూచించారు.అనంతారం గ్రామంలో డ్రైనేజీ,సీసీ రోడ్లు,తదితర అభివృద్ధి పనులకు వెంటనే నిధులు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంజూరు చేశారు.కొత్తగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంలో మళ్లీ తిరిగి అసైన్ మెంట్ కమిటీల ద్వారా నిరుపేద ప్రజలకు భూమిని పంపిణీ చేసే సౌకర్యం ఉంటుందని వివరించారు.ఇందిరమ్మ ఇండ్లు,500 రూపాయలకు గ్యాస్ సిలిండర్,పెన్షన్,200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగానికి గ్యాస్ సబ్సిడీ,తదితర అంశాలపై ప్రజలు లేవనెత్తిన సందేహాలను అధికారులు నివృత్తి చేశారు.అనంతరం తదుపరి వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పంచాయితీ రాజ్ ఈఈ సుదర్శన్ రెడ్డి,తహశీల్దార్ ఫారుక్,ఎంపీడీఓ శశికళ,సీఐ మొగిలి,ఎస్సై శ్రీకాంత్,ఎంపీఓ శ్రీనివాస్,తదితర రెవెన్యూ,పంచాయితీరాజ్,సెస్ అధికారులు తదితరులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి,మాజీ ఎంపీపీలు ఉట్కూరి రమణారెడ్డి,గుడిసె ఐలయ్య యాదవ్,మానకొండూరు నియోజకవర్గం అధికార ప్రతినిధి పసుల వెంకటి,మాజీ పాక్స్ చైర్మన్ ఐరెడ్డి మహేందర్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్,మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు చల్ల నారాయణ,మాజీ ఎంపీటీసీ పుష్పలత–నాగయ్య,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మచ్చ రాజేశం,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బడుగు లింగం,దివంగత మాజీ సర్పంచ్ వొల్లల లక్ష్మీనారాయణ గౌడ్ తనయుడు వొల్లాల వెంకటేశం,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బొల్లం శ్రీనివాస్,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వొల్లాల వెంకటేశం,మాజీ సర్పంచ్ చొప్పరి అశోక్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిట్టి వెంకట్రాంరెడ్డి,ఎండి ముజాఫర్,వొల్లాల రాములు,మాజీ ఎంపీటీసీలు,మాజీ సర్పంచులు,డైరెక్టర్లు,అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు,గ్రామ కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ‘సామాజిక తెలంగాణ ఇంకా రాలేదనిహొకల్వకుంట్ల కవిత...



**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 02 / మన వార్త జిల్లా ప్రతినిధి**

హైదరాబాద్ లోని సిఎల్పీ మీడియా పాయింట్ లో ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్వకుంట్ల కవితకు తెలంగాణ రాష్ట్రం పైనహొఇప్పటికైనా సోయిహొవచ్చింది..? కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా కవిత పచ్చి నిజాలు మాట్లాడారు. సామాజిక తెలంగాణ ఇంకా రాలేదనిహొకవిత వ్యాఖ్యానించింది. రాష్ట్ర తలసరి ఆదాయం కవితకు ఇప్పుడు గుర్తుకు వచ్చింది.మా ప్రభుత్వం భూమి లేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద సాయం అందిస్తోంది. పంది కొక్కుల్లాహొపది ఏళ్ల పాటు రాష్ట్రాన్ని దోచుకున్నారు. అప్పుడు కవితకు సోయి రాలేదు. ముఖ్యమంత్రి , పార్టీ అధ్యక్షుడు , వర్కింగ్ ప్రెసిడెంట్ , మంత్రులు అన్ని మీ సామాజిక వర్గంహొదగ్గరహొఉన్నప్పుడు కవితకు సామాజిక న్యాయం గుర్తుకు రాలేదా..?హొసామాజిక తెలంగాణ కోసం కులగణన చేస్తుంటే మీ నాన్న , అన్న ఎందుకు సర్వేలో పాల్గొనలేదు..?హొ10 ఏళ్లలో కార్మికులకుహొకవిత ఎందుకు అండగా నిలబడలేదు..?హొఆర్టీసీ కార్మికులు 50 రోజులు సమ్మె చేసి 30 మంది చనిపోతే ఎందుకు కవిత ఆ నాడు స్పందించలేదు..?హొ కల్వకుంట్ల కుటుంబంలో తగాదాలు వచ్చి తన ప్రాధాన్యంహొతగ్గిపోవడం వల్లనే కవిత ఇప్పుడు మాట్లాడుతుంది. అధికారంలో ఉన్నప్పుడేహొకేసీఆర్ ను కవిత ప్రశ్నిస్తే రాష్ట్రం ఇంకోలా ఉండేది...ఇప్పటికైనా కవిత కళ్లుహొతెరిచి మాట్లాడుతున్నందుకుహొసంతోషం.కేసీఆర్ హయాంలో చేసిన తప్పులను ఇంకా బయటపెట్టి కవిత తెలంగాణ ప్రజల రుణం తీర్చుకోవాలి. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కులగణన పైన సోయి లేకుండా మాట్లాడుతున్నాడు. కాంగ్రెస్ గురించి తన స్థాయిని తగ్గించుకునిహొకిషన్ రెడ్డి మాట్లాడుతున్నాడు. కులగణన చేయాలని ప్రధాని మోదీ నిర్ణయించడంతో తెలంగాణ బీజేపీ నేతలకు దిమ్మ తిరిగి పోయింది. రేవంత్ రెడ్డిని ప్రధాని మోదీ హీరో చేశారు. అందుకే బీజేపీ నేతలు బాధపడుతున్నారు. కులగణనతో దేశంలోనే రేవంత్ రెడ్డి హీరోలా నిలబడటాన్నిహొబీజేపీ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారు. బీసీ బిల్లును గవర్నర్ ఆమోదించి రాష్ట్రపతికి పంపడం మా తొలి విజయమని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య అన్నారు.

## వివాహిత దారుణ హత్య



**కొడిమ్యాల: మే 2 మన వార్త ప్రతినిధి శ్రీనివాస్**

తేదీ 02-05-2025 రోజున ఉదయం 10:30 గంటలకు అందిన సమాచారం మేరకు కొడిమ్యాల గ్రామానికి చెందిన ఆవుదుర్తి మమత %ఖ/శీ% మహేందర్ 35 సంవత్సరాలు, కులం మంగలి , హత్యకు గురయ్యారు, వివరాల్లోకి వెల్లగా ఆమె కు 20 సంవత్సరాల క్రితం ఆవుదుర్తి మహేందర్ కొడిమ్యాల తో వివాహం జరుగింది , గత సంవత్సరం నుండి ఆమెను తన భర్త అయిన ఆవుదుర్తి మహేందర్ మరియు అత్తమామలు ఆవుదుర్తి వజ్రవ్వ, లక్ష్మణ్ మరియు మరదులు అయిన ఆవుదుర్తి అనిల్, ఆవుదుర్తి వెంకటేష్ లు ఆస్తి తగాదాల విషయంలో,మమతను కట్న కానుకలు తీసుకు రాలేదని మరియు సంతానం లేదని మానసికంగా వేధించడమే కాకుండా తన వల్లనే ఆస్తి తగాదాలు జరుగుతున్నాయని నిందించేవారు . అయితే ఇట్టి తగాదాల విషయంలో తన భార్యను చంపాలని నిర్ణయించుకుని కోడిమ్యాలలోని వారి ఇంటికి తీసుకొని వచ్చి హత్య చేసినాడు, కానీ మమత యొక్క తల్లిదండ్రులకు తన భార్య కనబడటం లేదని తేది 26/04/2025 నాడు తెలుపగా, వారు వెతికి తేదీ 28 /04/2025 రోజున కరీంనగర్ వన్ టౌన్ పిఎస్ లో దరఖాస్తు ఇచ్చి, మహేందర్ ను అతని తల్లిదండ్రులను మమత యొక్క జాడ గురించి నిలదీయగా వారు మాట దాటవేస్తుండడంతో అనుమానంతోని తేదీ 02/05/2025 రోజున తాళం వేసిన కొడిమ్యాలలోని వారి ఇంటిని తనిఖీ చేసి చూడగా అందులో మా అల్లుడు మహేందర్ తన కూతురు మమతను హత్య చేసి ఉండడం చూశాననీ మమతయొక్క తల్లి రాచకొండ పద్మ సత్తయ్య మల్లాపూర్ , గంగాధరమండలం, ఫిర్యాదు ఇవ్వగా కొడిమ్యాల పోలీస్ స్టేషన్ నందు గారు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినారు.


## రైతు ఉత్పత్తిదారుల సహకార సంఘాలని ఏర్పాటు చేయాలి



**-హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య...**

**హనుమకొండ మే 02(మనవార్త ప్రతినిధి ):**ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పాక్స్ ఆధ్వర్యంలో రైతు ఉత్పత్తిదారుల సహకార సంఘాలను ఏర్పాటు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో వివిధ శాఖల అధికారులతో డిస్ట్రిక్ట్ కో-ఆపరేటివ్ డెవలప్మెంట్ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ ఆదేశాల మేరకు కొత్తగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో రైతు ఉత్పత్తిదారుల సహకార సంఘాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కొత్తగా రెవెన్యూ మండలాల ప్రాతిపదికగా రైతు పరపతి సేవల కోసం పిఎసిఎస్ లను ఏర్పాటు చేయాలన్నారు.ఇదే సంఘాల ఆధ్వర్యంలో రైతు ఉత్పత్తిదారుల సహకార సంఘాలను ఆత్మకూరు మండలం పెంచికలపేట, పెద్దాపూర్, శాయంపేట మండలం శాయంపేట, ధర్మసాగర్ మండలం ధర్మసాగర్, కమలాపూర్ మండలం కమలాపూర్, కాజీపేట మండలం కాజీపేట దర్గా,హసన్పర్తి మండలం వంగపహాడ్ ఏరియాలలో రైతు ఉత్పత్తిదారుల సహకార సంఘాలను ఏర్పాటు చేయాలన్నారు.భవిష్యత్తులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో కామన్ సర్వీస్ సెంటర్లు, జన ఔషధీ కేంద్రాలు, పెట్రోల్ బంకులు, రైతులకు ఉపయోగపడే విధంగా గిడ్డంగులు ఏర్పాటు చేయాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, నాబార్డ్ అధికారి చంద్రశేఖర్, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కొమరయ్య, జిల్లా సహకార కేంద్ర బ్యాంకు సీఈఓ నజీర్ సుల్తాన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## చేపలు పట్టేందుకు వెళ్లి..



**- భార్య కళ్ళముందే భర్త మృతి..**

**శంకరపట్నం:మే02(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

చేపలు పట్టేందుకు వెళ్లి భార్య కళ్ళ ముందే భర్త చెరువుకుంటలో మునిగి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం..శంకరపట్నం మండలం మెట్పల్లి గ్రామానికి చెందిన కొల్లూరి చెంద్రమొగిలి (55) తన భార్య స్వరూపతో కలిసి తమ పొలం పక్కనే ఉన్న చింతకుంటలో చేపలు పట్టడానికి వెళ్లి కుంటలో మునిగి మృతి చెందాడు.కళ్ళముందే భర్త చనిపోవడంతో భార్య సరూప రోదనలు గ్రామస్తులను కంటతడి పెట్టించింది.మృతునికి ఇద్దరు కూతుళ్లు ఒక కొడుకు ఉన్నాడు.కాగా గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## మే 5 నుంచి 20 వరకు జిల్లాకు ఒక మండలంలో రెవెన్యూ సదస్సులు



**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 02 / మన వార్త జిల్లా ప్రతినిధి**

భూ భారతి చట్టం రూల్స్ ప్రకారం ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసు కోవాలని రాష్ట్ర రెవెన్యూ , హౌజింగ్ , సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.శుక్రవారం రోజు హైదరాబాద్ నుంచి రాష్ట్ర రెవెన్యూ , హౌజింగ్ , సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు , సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ , రాష్ట్ర హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి గౌతమ్ లతో కలిసి భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులు , ఇందిరమ్మ ఇండ్ల పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద వార్త పత్రికల్లో వచ్చే వ్యతిరేక వార్తలకు ఎప్పటికప్పుడు రిజాయిండర్ జారీ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, ప్రజలకు చెల్లింపులు సకాలంలో అందుతుందని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ప్రధాన కార్యదర్శి కే రామ కృష్ణారావు మాట్లాడుతూ భూ భారతి చట్టం పైలెట్ ప్రాజెక్టు కింద వచ్చిన దరఖాస్తులను చట్టం ప్రకారం పరిష్కరించాలని సూచించారు. అధికారులు అందుబాటులో ఉన్న సమయాన్ని దృష్టిలో ఉంచుకొని దరఖాస్తుల స్ర్కూటిని మార్గం సుగమం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి భూ భారతి సమస్యలకు పరిష్కారం చేపట్టాలని అన్నారు. పేదలకు ప్రభుత్వం అందించే శాశ్వత ఆస్తి ఇందిరమ్మ ఇండ్లని, ఇది ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మమైన కార్యక్రమం అని, అర్హుల జాబితా ఎంపిక చేయడం చాలా కీలకం అవుతుందని, అనర్హులకు పథకం అందితే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని అధికారులు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని సి.ఎస్ పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలు , పట్టణ ప్రాంతాల్లో నిర్మించే ఇందిరమ్మ ఇండ్లకు కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా మనకు సహాయం అందే విధంగా మార్గదర్శకాలను పాటించాలని సిఎస్ అధికారులకు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ నివేదిస్తూ జిల్లాలో 8932 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కు గాను 8162 ఇండ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ వీడియో సమావేశంలో జడ్పీ సీఈవో శోభారాణి ఆర్డీఓ కృష్ణారెడ్డి, డిఆర్డిఏ పిడి నాగిరెడ్డి హౌసింగ్ పీడీ ఎల్. విజయ సింగ్ , భువనగిరి ఆలేరు డి ఈ లు టీ నాగేశ్వరరావు ఎం శ్రీరాములు వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## కూష్మాండ దేవి అవతారంలో అమ్మవారు



**మల్యాల. మే 02(మన వార్త ప్రతినిధి)**

మల్యాల నవదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారు శుక్రవారం కూష్మాండ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి మండపంలో కూష్మాండ దేవి దీపం వెలిగించారు. ఈ దీపం వెలిగించడం ద్వారా నరదృష్టి, శనిదోషం, ఆర్థిక సమస్యలు, నెగెటివ్ ఎనర్జీటీ వంటివి తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. అనంతరం భవాని భక్తులు అమ్మవారి చెంత లలిత పారాయణం, కూష్మాండ దేవి శ్లోకాన్ని భక్తిశ్రద్ధలతో ఆలపించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఓడ్నాల నారాయణ, జనగాం వెంకటేశం, కటకం మహేష్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## వివిధ దేశాల సుందరీమణుల రామప్ప సందర్శన



**ములుగు మే 2 మనవార్త**

ప్రపంచంలోని వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు ఈనెల 14వ తేదీన ములుగు జిల్లా పర్యటన నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులును ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో హైదరాబాద్ లో నిర్వహించే మిస్ వరల్డ్ పోటీలలో పాల్గొంటున్న వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు.ఈ నెల 14వ తేదీన రామప్ప సందర్శన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్ పి శభరిష్, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు లతో కలసి సంబంధిత అధికారులతో సందర్శన ఏర్పాట్లు, భద్రత, పర్యటన ప్రాంతాల వద్ద ఏర్పాట్లు, తదితర అంశాలపై సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఈవెంట్ మేనేజ్ మెంట్ సంస్థ షోబోట్ ప్రతినిధులు వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు సందర్శించే ప్రదేశాలను వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా పర్యటనలో భాగంగా హైదరాబాద్ నుండి రామప్ప హరిత కాకతీయ హెూటల్ కి చేరుకుంటారని, అక్కడ వారికి స్వాగతం కార్యక్రమం ఉంటుందన్నారు.వారి రాక సందర్భంగా పోలీస్ భద్రత పటిష్టంగా ఉండాలని అన్నారు.హరిత కాకతీయ నుండి రామప్ప దేవాలయానికి చేరుకుని దైవ దర్శనం చేసుకుంటారని, ఆలయం వద్ద బ్యారికేడ్ల ఏర్పాటు చేయాలని, ఆలయ విశిష్టతను తెలియజేసేందుకు గైడ్ అందుబాటులో ఉండాలన్నారు.అక్కడ ఫోటో షూట్, వాహనాల పార్కింగ్, పారిశుధ్య నిర్వహణ, తదితర ఏర్పాట్లు చేయాలన్నారు. ఈవెంట్ మేనేజ్మెంట్ సంస్థ షో బోట్ ప్రతినిధి , పోలీస్, పర్యాటక, ఇతర అధికారులతో చర్చించారు. యునెస్కో గుర్తింపు పొందిన దేవాలయం సందర్శన అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, డిన్నర్ అనంతరం హైదరాబాద్ కు బయలుదేరుతారని అన్నారు.మే 8వ తేది నుండి 17 వరకు శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహస్వామి కళ్యాణ బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. ఆదేశించారు.మంగపేట మండల మల్లూరు గ్రామం లోని శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహస్వామి దేవాలయం లో మే 8వ తేది నుండి 17 వరకు జరుగనున్న బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పై అధికారుల తో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భగా కలెక్టర్ మాట్లాడుతూ మే 8వ తేది నుండి 17 వరకు శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహస్వామి కళ్యాణ బ్రహ్మోత్సవాలకు వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, పారిశుధ్యం, త్రాగునీటి ఏర్పాటు చేయాలని, పార్కింగ్ స్థలాల్లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని, పారిశుధ్య నిర్వహణ నిరంతరం కొనసాగాలన్నారు. లైటింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు.ఈ సమావేశంలో ఆర్డీఓ వెంకటేష్, డి ఎస్ పి రవీందర్, సంబంధిత శాఖల అధికారులు, మండల అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి పత్రం



**ఇల్లంతకుంట మే 02(మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**

ఇల్లంతకుంట మండలంలోని ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలపై పరిష్కరించాలని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కు ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మంద రాజు పేర్కొన్నారు.శుక్రవారం రోజున ఇల్లంతకుంట మండలంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.గత నాలుగు నెలల నుండి వేతనాలు రాక ఇబ్బంది పడుతున్న ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలపై ఎమ్మెల్యేకు వివరించి చెప్పడం జరిగింది.గతంలో మేనిఫెస్టోలో పెట్టిన ప్రకారం ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చిన ప్రకారంగా మాకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ నాలుగు నెలల నుండి ఆగిపోయిన వేతనాలను ఇప్పించగలరని కోరడం జరిగింది.ఇట్టి విషయాన్ని ఎమ్మెల్యే స్పందించి కమిషనర్ ఆఫీస్ కి ఫోన్ చేసి మాట్లాడారు.వారు స్పందించి వేతనాలు రాని విషయం వాస్తవమే త్వరలోనే పరిష్కారం చేస్తామని కమిషనర్ ఆఫీస్ నుంచి హామీ ఇవ్వడం జరిగింది అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మంద రాజు,సత్యనారాయణ,విజయ,చంద్రశేఖర్,కనుకయ్య,మమత,వేణు,తిరుపతి,రమ,శ్రీనివాస్ మండల ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**నిజాంపేటమే 02 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

పార్లమెంట్ లో దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మంత్రుల సమావేశంలో దేశ వ్యాప్తంగా అన్ని కులాల గణన చేపట్టాలని నిర్ణయం తీసుకోవడం దానిపై హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం నిజాంపేట మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. దేశంలో ఉన్న అన్ని కులాల వారికి సముచిత న్యాయం చేసేలా కుల గణన చేపట్టడం హర్షించదగ్గ విషయం అని నిజాంపేట బిజెపి మండల శాఖ పక్షాన నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మహంకాళి నరేష్, మండల ఉపాధ్యక్షులు పప్పుల సిద్దారామ్ రెడ్డి, బీజేవైఎం జిల్లా ఉపాధయ్యక్షులు ప్రశాంత్ గౌడ్, %ూు% మోర్చా అధ్యక్షులు కిషన్ నాయక్,బూత్ అధ్యక్షులు రమేష్, కుమార్,జాల పోచయ్య, కుమ్మరి పోచయ్య, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టి అట్రాసిటీ కేసులపై చర్యలు తీసుకుంటాం...




**–భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 02 / మన వార్త జిల్లా ప్రతినిధి**

శుక్రవారం రోజు కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో డీసీపీ ఆకాంక్ష్ యాదవ్ , జిల్లా కలెక్టర్ హనుమంతరావు , భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.ఏప్రిల్ 24 నుండి మార్చి 25 వరకు అట్రాసిటీ కేసుల పరిష్కారం గురించి కమిటీ సభ్యులు కమిటీ సమావేశంలో అధికారులతో చర్చించారు. జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ జిల్లాలో అట్రాసిటీ కేసుల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం కృషి చేయాలని కోరారు. భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కమిటీ పటిష్టంగా ఉండటం అభినందించారు. అట్రాసిటీ కేసులలో నిరూపణ లేని కేసులపై కూడా స్పందించడం కమిటీ పనితీరుకు నిదర్శనం అన్నారు. పాలనపరంగా ఎన్ని ఇబ్బందులు ఉన్న అట్రాసిటీ కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ జిల్లాలో ప్రతినెల అన్ని మండలాల్లో సివిల్ రైట్స్ డే జరపాలని జిల్లా అధికారులందరికీ ఆదేశాలు జారీ చేశామన్నారు.జిల్లాలో చార్జి సీటు స్పీడ్ అప్ గా ఉందని , జిల్లాల్లో విద్యా వ్యవస్థ మెరుగుపడాలని , పేద విద్యార్థులకు సిఎస్ఆర్ ఫండ్స్ నుండి సహాయం అందించేందుకు శాసనసభ్యుల సహకారం తీసుకుంటామని కలెక్టర్ వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో భువనగిరి , చౌటుప్పల్ , యాదగిరిగుట్ట ఏసీపీలు , కమిటీ సభ్యులు బి. సుదర్శన్ , ఎస్ శివలింగం , కే. నర్సింగరావు , బి. తిరుమలేష్ , బి. రాజన్ నాయక్ , జిల్లా అధికారులు ఎస్సీ అభివృద్ధి అధికారి వసంత కుమారి , నాగిరెడ్డి , ఈ డి ఎస్ సి కార్పొరేషన్ శ్యాంసుందర్ , గ్రౌండ్ వాటర్ అధికారి జ్యోతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు సందర్శన..



**జమ్మికుంట, మే 02( మన వార్త ప్రతినిధి ):**

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం సందర్శించారు.కొనుగోళ్లపై రైతులను అడిగి తెలుసుకున్నారు.జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలోని ఇందిరా క్రాంతి పథకం ద్వారా కొనుగోలు చేస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం సందర్శించి వరి ధాన్యం కొనుగోళ్ళను పరిశీలించి రైతు సోదరులకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. బస్తాకు తరుగు పేరిట రెండు కిలోలు కట్ చేస్తున్నారని అ సమస్యను పరిష్కరించాల్సిందిగా రైతు సోదరులు చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం దృష్టికి తీసుకువెళ్లగా తక్షణమే స్పందించిన వారు ఏపీఎంతో ఫోన్ లో మాట్లాడి బస్తాకు కిల చొప్పున తప్ప ఎక్కువ కట్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం హమాలీ సోదరులు ధాన్యం కొనుగోలు కేంద్రంలో పనిచేస్తున్న తమకు మంచినీటి వసతి, మజ్జిగ ప్యాకెట్లు ఇవ్వడం లేదని తెలుపగా తక్షణమే హమాలి సోదరులకు మంచినీటి వసతి తో పాటు మజ్జిగ ప్యాకెట్లు ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గేటి సదానందం, కాంగ్రెస్ పార్టీ మడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పుల సాంబశివరెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి చెన్నవేన రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు, మ్యాకమల్ల అశోక్, మడిపల్లి గ్రామ శాఖ ఉపాధ్యక్షులు మంగ అశోక్, యువజన కాంగ్రెస్ నాయకులు రామిడి సూర్యతేజా రెడ్డి, రైతులు ,హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడి చిత్రపటానికి పాలాభిషేకం



**జమ్మికుంట, మే 02( మన వార్త ప్రతినిధి):**

కులగణన చేపట్టడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆద్వర్యంలో పార్టీ శ్రేణులు గాంధీ చౌరస్తా లో మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎర్రబెల్లి సంపత్ రావు, కొలకాని రాజు, జీడి మల్లేష్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కులగణన అంటే జనాభా లెక్కల సమయంలో ప్రజల కులాల వారిగా సమాచారాన్ని సేకరించడం అని, దేశంలోని వివిధ కులాల సమూహాల పంపిణీ, సామాజిక, ఆర్థిక స్థితిగతులను తెలుసుకుని ప్రభుత్వ పథకాలు మరియు సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. నేటికీ మన దేశంలో అక్కడక్కడా కుల వివక్ష ఉందని దానిని రూపుమాపేందుకు ఈ కులగణన ప్రజల్లో అవగాహన కల్పించి దోహదపడుతుందని చెప్పారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన కులగణన సరిగా లేదని, తప్పుల తడక ఉందని ఎద్దేవా చేశారు. ఈకార్యక్రమంలో మోతె స్వామి, ఇటుకాల స్వరూప, కేశ స్వరూప, గంగాభవాని, కైలాసకొటి గణేష్, యగ్గని చందు, రాజేష్ ఠాకూర్, రాకేష్ ఠాకూర్, మోడం రాజు, ముకుందా సుధాకర్, అప్పాల రవిందర్, కురిమిల్ల అశోక్, రాచపల్లి ప్రశాంత్, శ్రీవర్తి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# వయసేమో చిన్నది- ఈ వికలాంగుడి మనసేమో పెద్దది



సికింద్రాబాద్ గణపతి టెంపుల్ మాజీ చెర్మన్ ఓదెల సత్యనారాయణ వేములవాడకు వచ్చిన శుభ సందర్భంగా గొప్ప మనసుతో కరీంనగర్ జిల్లా వికలాంగుల సంఘం అధ్యక్షులు ఓదెల నరేష్ వేములవాడ లోని భీమేశ్వర సదన్ లో సత్యనారాయణ కి ఘనంగా సన్మానించారు.శుక్రవారం సాయంత్రం సికింద్రాబాద్ గణపతి టెంపుల్ మాజీ చైర్మన్ ఓదెల సత్యనారాయణ కుటుంబ సమేతంగా వేములవాడకు రావడం చాలా సంతోషకరమైన విషయం అని తెలంగాణ రాష్ట్ర వికలాంగుల హక్కుల సాధన సమితి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఓదెల నరేష్ ఘనంగా సన్మానించారు.ఎంతోమందికి సేవలు చేస్తూ ఎంతోమందిని ఆర్థికంగా సహాయం చేస్తూ ఎంతోమందికి సికింద్రాబాద్ గణేష్ టెంపుల్ లో సహాయ సహకారాలు తనవంతుగా సేవలు అందిస్తూ ఓదెల సత్యనారాయణ శుక్రవారం వేములవాడకు రావడం చాలా గొప్ప విషయం వారు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలని వికలాంగుడు ఓదెల నరేష్ కోరుతున్నాడు.

# భూ భారతి చట్టం రూల్స్ ప్రకారం దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు




**ములుగు మే 2 మనవార్త**

భూ భారతి చట్టం రూల్స్ ప్రకారం ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ లతో కలిసి భూ భారతి చట్టం, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్లు, నీట్ యు.జి. ప్రవేశ పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ డివిజన్ అధికారులు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు లతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్టు క్రింద చేపట్టిన 4 మండలాల్లో రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యలపై ప్రజల నుంచి 12 వేల 759 దరఖాస్తులు వచ్చాయని, భవిష్యత్తులో జరిగే రాష్ట్ర వ్యాప్త రెవెన్యూ సదస్సులలో ఎక్కువ మొత్తంలో దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని అన్నారు.గ్రామాల్లో ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు పరిష్కరిస్తే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని అన్నారు. నీట్ యు.జి. ప్రవేశ పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలని, ఏర్పాట్లలో ఎక్కడా లోటు రాకుండా చూసుకోవాలని అన్నారు.నీట్ యు.జి. ప్రవేశ పరీక్షకు జిల్లా స్థాయిలో చేస్తున్న ఏర్పాట్ల గురించి అభ్యర్థులకు తెలిసే విధంగా పత్రికల, మీడియా ద్వారా ప్రచారం కల్పించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు ముందుగానే సకాలంలో చేరుకునేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ వెంకటాపూర్ మండలంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో 9 రెవెన్యూ గ్రామాల నుంచి 4555 దరఖాస్తులు వచ్చాయని, వీటిలో 1593 సాదా బైనమా దరఖాస్తులు వచ్చాయని, కొత్త పాస్ బుక్కుల కు 1701 దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు.పొజిషన్ లో ఉండి లింక్ డాక్యుమెంట్ ఉంటే సాదా బైనామా దరఖాస్తులు పరిష్కారం అవుతాయని రైతులకు అవగాహన కల్పించామని తెలిపారు. సాధా బైనామా దరఖాస్తులు కాకుండా వచ్చిన 273 దరఖాస్తులలో సర్వే నెంబర్, విస్తీర్ణం తప్పు దరఖాస్తులు అధికంగా ఉన్నాయని, వీటిలో ఇప్పటి వరకు 203 దరఖాస్తుల స్క్రూటిని పూర్తయిందని అన్నారు. అసైన్డ్ భూములు సమస్యలు 441 వచ్చాయని కలెక్టర్ తెలిపారు. వెంకటాపూర్ మండలంలో 03 బృందాలతో 18 మంది ఎంక్వైరీ ఆఫీసర్స్ తో భూ సర్వే కు ప్రణాళిక సిద్ధం చేశామని, 20 రోజుల వ్యవధిలో సర్వే చేసి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతుల నుంచి సానుకూలంగా స్పందన వస్తుందని అన్నారు.ఈ వీడియో సమావేశంలో ఆర్డీఓ వెంకటేష్, హౌసింగ్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులు , తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా వేంకటేశ్వర స్వామి నిత్య కళ్యాణోత్సవం



**–స్వర్ణగిరి సకలైశ్వర్య ప్రధాయిని శ్రీ పద్మావతి అమ్మవారికి కుంకుమార్చన...**

**–రామానుజాచార్య స్వామి వారికి నవకలశ పూర్వక పంచామృతాభిషేకం...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 02 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి తిరుమల శ్రీ స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో శుక్రవారం రోజున ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకొని జగదాచార్యులైన భగవద్ రామానుజాచార్యులు 1008 తిరునక్షత్ర మహోత్సవంలో భాగంగా స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఉదయం శ్రీ సన్నిధి రామానుజాచార్య స్వామి వారికి నవకలశ పూర్వక పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం శ్రీ వారి పాదాల వద్ద ఉన్న శ్రీ త్రోవ భాష్యకార రామానుజ స్వామివారికి కూడా అభిషేకం నిర్వహించారు. కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించారు.అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు , ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువు తీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది.ఉదయం 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం ఆలయ ఖఅర్చకులు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థంను బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 7 గంటలకు స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు.స్వర్ణగిరి క్షేత్రంలో లోక కళ్యాణం కొరకు సుదర్శన నరసింహ హవనం నిర్వహించారు. ఉదయం 10:30 లకు శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి , సువర్ణ భరిత వజ్రాభరణాలతో , సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి స్వామివారి విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ వాయిద్యాల నడుమ ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామి వారి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 కు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామాల నడుమ తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో సకలైశ్వర్య ప్రధాయిని అయిన శ్రీ పద్మావతి అమ్మవారికి అష్టోత్తర శతనామాలతో , విశేష కుంకుమార్చన సేవ ఘనంగా చేయడం జరిగింది. ఈరోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

# మున్సిపాలిటీకి మూడు కోట్ల నిధుల అందజేత..



**జమ్మికుంట, మే 02( మన వార్త ప్రతినిధి)బీ**

ఆస్తి పన్ను వసులలో 100 శాతం వసూలు చేసి 5 శాతం రిబేట్ లలో జమ్మికుంట మున్సిపాలిటీ తెలంగాణ రాష్ట్రంలో మొదటి స్థానం సాధించినందుకు గాను మున్సిపల్ సెక్రటరీ టి. కే. శ్రీదేవి మూడు కోట్ల నిధుల ప్రొసీడింగ్ పత్రాన్ని సచివాలయం లో మున్సిపల్ కమిషనర్ కు అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ సెక్రటరీ శ్రీదేవి మాట్లాడుతూ రాష్ట్రంలో ఆస్తి పన్ను వసూళ్లలో 100 శాతం వసులు చేసి, మొదటి స్థానం సాధించినందుకు గాను, జమ్మికుంట మున్సిపాలిటీకి అరుదైన గౌరవం ప్రదంగా పట్టణ అభివృద్ధికై మూడు కోట్ల నిధులు మంజూరు చేస్తూ ప్రొసీడింగ్ పత్రాన్ని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ కు అందజేసినట్లు తెలిపారు. గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా మార్చి నెలకు ముందుగానే పన్ను వసూళ్లు పూర్తి చేయాలని కమిషనర్ అయాజ్ ను, సిబ్బందిని ఆదేశించారు. పన్ను వసూళ్లలో కష్టించి పని చేసిన మున్సిపల్ సిబ్బందిని మున్సిపల్ సెక్రటరీ శ్రీదేవి అభినందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ మూడు కోట్ల నిధులు పట్టణంలోని జంక్షన్ లతో మున్సిపాలిటి ఆదాయం సమకూర్చే వాటికి, అభివృద్ధి పనులకు ఖర్చు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఆర్.ఐ. భాస్కర్, ఆర్.ఓ వాణి, మున్సిపల్ అధికారులు మహేష్, బిల్ కలెక్టర్ మొగిలయ్య, పాషా, కుమార్ లతో పాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.